గురువారం 06-6-2024

# ముందడుగు

దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 356, పేజీలు: 4 | ₹ 6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచేయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com

# దేశవ్యాప్తంగా నోటాకు 63,72,220 ఓట్లు

## అత్యధికంగా బీహార్ రాష్ట్రంలో 8,97,323 ఓట్లు ■ ఆంధ్రప్రదేశ్‌లో 3,98,777 ఓట్లు పోలయ్యాయి

**ముందడుగు జాతీయం:**

2024 లోక్‌సభ ఎన్నికల్లో నోటా (నన్ ఆఫ్ ది ఎబౌ)కు 63,72,220 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. అత్యధికంగా బీహార్ రాష్ట్రంలో 8,97,323 ఓట్లు నోటాకు పడినట్లు పేర్కొన్నారు. ఆ తర్వాత ఉత్తరప్రదేశ్‌లో 6,34,971 ఓట్లు, మధ్యప్రదేశ్‌లో 5,32,667 ఓట్లు, పశ్చిమ బెంగాల్‌లో 5,22,724 ఓట్లు, తమిళనాడులో 4,61,327 ఓట్లు, గుజరాత్‌లో 4,49,252 ఓట్లు, మహారాష్ట్రలో 4,12,815 ఓట్లు, ఆంధ్రప్రదేశ్‌లో 3,98,777 ఓట్లు, ఒడిశాలో 3,24,588 ఓట్లు నోటాకు పోలయ్యాయి. 2019 ఎన్నికల్లో నోటాకు పోలైన ఓట్లు 65,22,772. ఈ ఎన్నికల్లో ఆ సంఖ్య రెండు లక్షలకు తగ్గింది. ఆ ఎన్నికల్లోనూ బీహార్‌లోనే అత్యధికంగా 8,16,950 ఓట్లు నోటాకు పోలయ్యాయి.

ఈ సార్వత్రిక ఎన్నికలలో మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో బీజేపీ సిట్టింగ్ ఎంపీ అభ్యర్థి శంకర్ లాల్వానీ అత్యధిక మెజారిటీలో చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. ఆయన తన ప్రత్యర్థిపై 11 లక్షల 75 వేల 92 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఓట్ల మెజారిటీలోనే కాదు అత్యధిక నోటా ఓట్లు పోలైన నియోజకవర్గంగా కూడా ఇండోర్ రికార్డుల్లో నిలిచింది. ఇక్కడ నోటాకు అత్యధికంగా 2.18 లక్షల ఓట్లు పోలయ్యాయి.




ఇండోర్‌లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన అక్షయ్ కాంతి బామ్ చివరి నిమిషంలో నామినేషన్ విత్‌డ్రా చేసుకుని పార్టీకి షాక్ ఇచ్చిన సంగతి తెలిసిందే. దీంతో నోటాకు ఓటు వేయాలని ప్రజలకు కాంగ్రెస్ పిలుపునిచ్చింది.

# ఎన్డీయే పక్షనేతగా మోడీ ఏకగ్రీవం

- తీర్మానం చేసిన భాగస్వామ్య పార్టీలు
- ఐక్యంగా పోరాడి గెలిచామని వెల్లడి



**ముందడుగు ఢిల్లీ:**

ఎన్డీయే పక్షనేతగా నరేంద్రమోడిని ఏకగ్రీవం చేస్తూ భాగస్వామ్య పార్టీల నేతలు తీర్మానించారు. ఢిల్లీలోని ప్రధాని నివాసంలో జరిగిన సమావేశానికి భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, తెదేపా అధినేత చంద్రబాబు, నీతీశ్ కుమార్ (జేడీయూ), ఏక్‌నాథ్ శిందే (శివసేన), హెచ్.డి.కుమారస్వామి (జేడీఎస్), చిరాగ్ పాసవాన్ (ఎల్‌జేపీఆర్‌వీ), జితన్‌రామ్ మాంఝీ మిగతా 2లో

## లోక్ సభలో ఉద్యోగం చేస్తారా..

వివరాలు 3లో

# కేజ్రీవాల్‌కు దక్కని ఊరట

## మధ్యంతర బెయిల్ తిరస్కరించిన కోర్టు

**ముందడుగు ఢిల్లీ:**




ఢిల్లీ లిక్కర్ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో తీహార్ జైల్లో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంత బెయిల్ విషయంలో ఊరట దక్కలేదు. ఈ కేసులో మధ్యంతర బెయిల్‌ను మరోసారి పొడిగించాలంటూ తాను పెట్టుకున్న అభ్యర్థనను ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు తిరస్కరించింది. అనారోగ్య పరిస్థితుల కారణంగా వైద్య పరీక్షల నిమిత్తం తనకు మరో 7 రోజులు మధ్యంతర బెయిల్ కోరుతూ కేజ్రీ రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన స్పెషల్ కోర్టు.. బెయిల్ పిటిషన్‌ను కొట్టేసింది. వైద్య పరీక్షలను తీహార్ జైల్లోనే నిర్వహించాల్సిందిగా అధికారులకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అవసరమైన అన్ని వైద్య పరీక్షలు నిర్వహించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు కేజ్రీ జ్యుడీషియల్ కస్టడీని మరో 14 రోజులకు పొడిగించింది. జూన్ 19 వరకూ కస్టడీని పొడిగిస్తూ ఆదేశాలిచ్చింది.



## హిమాలయాల్లో ట్రెక్కింగ్ చేస్తూ నలుగురు మృతి

వివరాలు 2లో




## వాట్సాప్‌లో డిలీట్ మెసేజులు ఇలా చూడొచ్చు

వివరాలు 3లో



## బంగారానికి ఎందుకు అంత విలువ

వివరాలు 4లో

ముందడుగు
గురువారం, 06-6-2024, హైదరాబాద్

# ఎన్డీయే పక్షనేతగా మోడీ ఏకగ్రీవం

మొదటిపేజీ తరువాయి

(హెచ్ఏఎం), పవన్ కల్యాణ్ (జనసేన), సునీల్ తట్కరె (ఎన్సీపీ), అనుప్రియ పటేల్ ఏడీ(ఎస్), జయంత్ చౌదరి (ఆర్ఎల్డీ), ప్రఫుల్ పటేల్ (ఎన్సీపీ), ప్రమోద్ బోరో (యూపీపీఎల్), అతుల్ బోరా (ఏజీపీ), ఇంద్ర హంగ్ సుబ్బ (ఎస్కేఎం), సుదేష్ మహతో ( ఏజేఎస్యూ) తదితరులు సమావేశానికి హాజరయ్యారు.

మోదీ సారథ్యంలో పదేళ్లుగా ప్రజాసంక్షేమ విధానాల కారణంగా 140 కోట్ల మంది దేశ ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారు. చాలా సుదీర్ఘ విరామం.. దాదాపు 6 దశాబ్దాల తర్వాత దేశ ప్రజలు వరుసగా మూడోసారి సంపూర్ణ మెజారిటీతో బలమైన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. 2024 లోక్సభ ఎన్నికల్లో మోదీ నేతృత్వంలో ఐక్యంగా పోరాడి గెలిచినందుకు గర్విస్తున్నాము. భారతదేశ వారసత్వాన్ని పరిరక్షించడం ద్వారా.. దేశ సర్వతోముఖాభివృద్ధి కోసం, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఎన్డీయే ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది'' అని తీర్మానంలో నేతలు పేర్కొన్నారు.

# హిమాలయాల్లో ట్రెక్కింగ్ చేస్తూ నలుగురు మృతి

## జాడ తెలియని మరో 18 మంది ట్రెక్కర్లు ■హెలిప్యాడ్ ద్వారా సహాయక చర్యలకు ఏర్పాట్లు

ముందడుగు జాతీయం:

కర్ణాటకకు చెందిన 18 మంది ట్రెక్కర్లు, మహారాష్ట్రకు చెందిన ఒకరు హిమాలయాల్లో 4,1004,400 మీటర్ల ఎత్తులో ఉన్న సహస్రతల్ ఆల్పైన్ సరస్సు వద్ద బుధవారం ట్రెక్కింగ్ చేస్తుండగా మంచులో చిక్కుకుపోయారు. వీరిలో నలుగురు మరణించగా మరో 18 మంది జాడ తెలియరాలేదని అధికారులు తెలిపారు. వీరితో పాటు ముగ్గురు స్థానిక గైడ్లు ఉన్నట్లు తెలుస్తుంది.



హిమాలయన్ వ్యూ ట్రెక్కింగ్ ఏజెన్సీ 'మనేరి' ద్వారా 22 మంది సభ్యుల ట్రెక్కింగ్ బృందం మే 29న ఉత్తరకాశీ నుంచి 35 కి.మీ. దూరంలో ఉన్న ట్రెక్కింగ్ పాయింట్కు చేరుకుందని ఉత్తరకాశీ జిల్లా మేజిస్ట్రేట్ మెహర్బన్ సింగ్ బిష్ట్ తెలిపారు. జూన్ 7 నాటికి బృందం తిరిగి రావాల్సిఉందని, కానీ చివరి బేస్ క్యాంప్ నుంచి సహస్రతల్కు చేరుకునేసరికి వాతావరణం సరిగా లేకపోవడంతో వారు దారి తప్పారని బిష్ట్ చెప్పారు. అనంతరం బృందంలోని నలుగురు సభ్యులు మరణించారని, ఇతరులు చిక్కుకుపోయారని ట్రెక్కింగ్ ఏజెన్సీ నిర్ధారించింది. వారు ఎక్కడ ఉన్నారో తెలుసుకోవడానికి ఏరియల్ రెస్క్యూ ఆపరేషన్లు చేపట్టామని జిల్లా మేజిస్ట్రేట్ తెలిపారు. అటవీ శాఖకు చెందిన 10 మంది సభ్యుల రెస్క్యూ టీమ్, ఎస్డీఆర్ఎఫ్ బృందం బుధవారం తెల్లవారుజామున ఉత్తరకాశీ నుంచి బయలుదేరాయని పేర్కొన్నారు. ఉత్తరకాశీ జిల్లా ఆసుపత్రి, భట్వాడీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అప్రమత్తం చేశామని, 14మంది రక్షణ సిబ్బంది, ఒక వైద్యుడిని ఘటనా స్థలానికి పంపామని అధికారులు తెలిపారు. క్షతగాత్రులను వెంటనే తరలించడానికి హెలికాప్టర్, అంబులెన్స్లను సిద్ధం చేశామన్నారు.

# జైలు నుంచే గెలుపొందిన ఎంపీలు

■పంజాబ్ నుంచి ఒకరు, జమ్మూ నుంచి మరొకరు

■ప్రమాణస్వీకారం చేసేందుకు అర్హులేనని వెల్లడి





ముందడుగు జాతీయం:

దేశంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఇద్దరు జైలు నుంచి గెలుపొందారు. పంజాబ్లోని ఖదూర్ సాహిబ్ స్థానం నుంచి వేర్పాటువాది అమృత్పాల్ సింగ్, జమ్మూకశ్మీర్లోని బారాముల్లా నుంచి ఉగ్రనిధుల కేసు నిందితుడు ఇంజినీర్ రషీద్ తాజా లోక్సభ ఎన్నికల్లో గెలుపొందారు. ప్రస్తుతం వీరిద్దరూ జైల్లో ఉండటంతో ఎంపీగా ప్రమాణస్వీకారం చేసేందుకు అనుమతిస్తారా? అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. అయితే, రాజ్యాంగ నిబంధనల ప్రకారం వీరు ప్రమాణం చేసేందుకు అర్హులేనని లోక్సభ మాజీ సెక్రటరీ జనరల్, రాజ్యాంగ నిపుణులు పీడీటీ ఆచారి తెలిపారు.

ఇలాంటి కేసుల్లో రాజ్యాంగ నిబంధనలు పాటించడం అత్యంత అవశ్యం. ఎన్నికల్లో గెలిచిన వ్యక్తి చట్టసభ్యుడిగా ప్రమాణం చేయడం అనేది రాజ్యాంగపరమైన హక్కు. అయితే, ప్రస్తుతం వీరిద్దరూ జైల్లో ఉన్నందున ప్రమాణస్వీకారం కోసం పార్లమెంట్కు తీసుకెళ్లేందుకు అధికారుల నుంచి అనుమతి పొందాలి. ప్రమాణం పూర్తయిన తర్వాత తిరిగి జైలుకు వెళ్లాలి'' అని ఆచారి వెల్లడించారు. జైల్లో ఉన్న వ్యక్తులు సభా కార్యకలాపాలకు హాజరయ్యేందుకు చట్టం అనుమతించదు. అందువల్ల ఎంపీగా ప్రమాణం చేసిన తర్వాత వారు సభకు హాజరుకాలేకపోవడంపై స్పీకర్కు లేఖ రాయాల్సి ఉంటుంది. వారి అభ్యర్థనలను సభాపతి సభ్యుల గైర్హాజరీపై ఏర్పాటైన హౌస్ కమిటీకి పంపుతారు. ఈ అభ్యర్థనలను అంగీకరించాలా? వద్దా అన్నదానిపై కమిటీ సిఫార్సులు చేస్తుంది. వాటిపై సభలో ఓటింగ్ నిర్వహించి నిర్ణయం తీసుకుంటారని ఆచారి తెలిపారు.

# అవినీతిపై మరింత పటిష్ట పోరాటం

■నంబర్ల గేమ్ రాజకీయాల్లో భాగమే

■కేంద్ర మంత్రివర్గం చివరిసారి సమావేశంలో మోడీ

ముందడుగు జాతీయం:



దేశంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించిన ఎన్డీయే కూటమి కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమైంది. ఈ క్రమంలోనే బుధవారం ప్రధాని నివాసంలో కేంద్ర మంత్రివర్గం చివరిసారిగా సమావేశమైంది. ఈ సందర్భంగా మోడీ కేబినెట్కు కీలక సూచనలు చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల ఫలితాలపై కూడా ఆయన మాట్లాడారు. ఫలితాల్లో నంబర్ల గేమ్ కొనసాగుతూనే ఉంటుంది. ఇది రాజకీయాల్లో భాగమే. దశాబ్ద కాలంలో దేశ అభివృద్ధికి మా ప్రభుత్వం ఎంతో కృషి చేసింది. అందుకు మీరూ ఎంతో శ్రమించారు. దీన్ని ఇలాగే కొనసాగించండి. అవినీతిపై పోరాటం మరింత పటిష్ఠంగా మారుతోంది. రాజకీయ ప్రయోజనాల కోసం అవినీతిని కొందరు (ప్రతిపక్షాలను ఉద్దేశిస్తూ) కీర్తిస్తున్నారు. ఈ సారి అవినీతిని రూపుమాపడంపై ఎన్డీయే దృష్టి సారిస్తుంది. ప్రపంచంలో భారత్ బలమైన శక్తిగా అవతరిస్తుంది. మనమంతా సమష్టిగా కృషి చేస్తే సరికొత్త అధ్యాయాన్ని లిఖించవచ్చు. ఇదే ప్రజలకు మోడీ హామీ'' అని ప్రధాని అన్నారు. కొందరు 10 గంటలు పనిచేస్తే.. నేను దేశం కోసం 18 గంటలు శ్రమిస్తా. వారు రెండు అడుగులు వేస్తే.. నాలుగు అడుగులతో ముందుకు సాగుతా. అన్ని ప్రాంతాలు, వివిధ వర్గాల ప్రజల అభివృద్ధికి ఎన్డీయే కూటమి కట్టుబడి ఉంది'' అని మోడీ పేర్కొన్నారు. సమావేశం అనంతరం ప్రధాని తన పదవికి రాజీనామా చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాజీనామా పత్రాన్ని సమర్పించారు. రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించారు. జూన్ 8న మోదీ ప్రధానిగా మరోసారి ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. దిల్లీలోని కర్తవ్యపథ్లో ఈ కార్యక్రమం జరగనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.




# నీట్ యుజి 2024లో టాప్ స్కోరర్లుగా ఆకాష్ విద్యార్థులు

ముందడుగు హైదరాబాద్:

టెస్ట్ ప్రిపరేటరీ సర్వీసెస్లో జాతీయ అగ్రగామి అయిన ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఏఈఎస్ఎల్), ప్రతిష్ఠాత్మకమైన నీట్ యుజి 2024 పరీక్షల్లో హైదరాబాద్కు చెందిన 15 మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన చేశారని సగర్వంగా వెల్లడించింది. ఈ విద్యార్థులలో అధికశాతం మంది 679 మరియు అంతకంటే ఎక్కువ స్కోర్లు సాధించారు. అనురన్ ఘోష్ 716 స్కోర్ చేయడం ద్వారా ఆల్ ఇండియా ర్యాంక్ ( ఏఐఆర్) 77, సాయి ప్రణవ్ లకినపల్లి 711 స్కోర్ చేయడం ద్వారా ఏఐఆర్ 306 , రిజ్వాన్ షేక్ 710 స్కోర్ చేయడం ద్వారా ఏఐఆర్ 549 , జయంత్ 706 స్కోర్ చేయడం ద్వారా ఏఐఆర్ 755 , అరుష్ దధీచ్ 705 స్కోర్ చేయడం ద్వారా ఏఐఆర్ 1391 , మరియు కె సర్వజ్ఞ 705 స్కోర్ చేయడం ద్వారా ఏఐఆర్ 856 సాధించటం తో పాటుగా మరెంతో మంది విద్యార్థులు మెరుగైన ర్యాంక్ లు సాధించారు.

అసాధారణ విజయాన్ని సాధించినందుకు విద్యార్థులను అభినందించిన , ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఏఈఎస్ఎల్) చీఫ్ అకడమిక్ , బిజినెస్ హెడ్ ధీరజ్ కుమార్ మిశ్రా మాట్లాడుతూ, "విద్యార్థులు సాధించిన ఆదర్శప్రాయమైన ఫీట్కి మేము వారిని అభినందిస్తున్నాము అన్నారు.

ముందడుగు
గురువారం, 06-6-2024, హైదరాబాద్

# ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

## 5000 మొక్కలు నాటిన హెచ్. బి. ఎల్ సిబ్బంది

**ముందడుగు హైదరాబాద్:**

ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా, ప్రముఖ బ్యాటరీ తయారీ సంస్థ హెచ్ బి ఎల్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్, శామీర్ పేట యూనిట్ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ యూనిట్ హెడ్ రాఘువేందర్ రెడ్డి అధ్యక్షతన ఫ్యాక్టరీ నందు పనిచేసే ఉద్యోగులు, కార్మికులు మొక్కలు నాటే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ వృక్ష జాతులకు సంబంధించిన సుమారు 5000 మొక్కలను ఫ్యాక్టరీ ప్రాంగణంలో నాటడం జరిగింది. మొక్కలు మానవాళి మనుగడకు ప్రకృతి సమతుల్యం కాపాడడానికి ఎంతో మేలు చేస్తాయని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఎన్విరాన్మెంట్ అధికారులు,మానవ వనరుల శాఖ అధికారులు, ఇతర శాఖల అధిపతులతో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# రీపెయింటింగ్ తో గొప్ప మైలురాయిని సాధించిన ఎంజీ ఇండియా

## హానికరమైన 30,000 కేజీలకు పైగా వీఓసీల విడుదల

**ముందడుగు హైదరాబాద్:**

100 సంవత్సరాల వారసత్వంతో, బ్రిటీష్ ఆటోమొబైల్ బ్రాండ్, తమ వినూత్నమైన మరియు సుస్థిరమైన చొరవలకు కూడా పేరు పొందిన ఎంజీ (మొర్రిస్ గరాజ్స్), ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాడు పర్యావరణ రక్షణ కోసం భారతదేశంలో సాధించిన గొప్ప విజయం గురించి ప్రకటించింది. భారతదేశంలో తమ సర్వీస్ కేంద్రాల్లో గత అయిదేళ్లుగా 1.72 లక్షల ఎంజీ వాహనాల రీపెయింటింగ్ ప్రక్రియల్లో నీటిఆధారిత పెయింట్స్ ను విలక్షణంగా వినియోగించడం ద్వారా, కంపెనీ 30,000 కేజీలకు పైగా వోలటైల్ ఆర్గానిక్ కాంపౌండ్స్ (వీఓసీలు) వాతావరణంలో విడుదల కాకుండా విజయవంతంగా కాపాడింది.

ఈ విజయం గురించి వ్యాఖ్యానిస్తూ, సతీందర్ సింగ్ బజ్వా, ఛీఫ్ కమర్షియల్ ఆఫీసర్, ఎంజీ ఇండియా, ఇలా అన్నారు, “సుస్థిరత మా వ్యాపారంలో ఒక అంతర్గత భాగం అనే వాస్తవాన్ని తెలియచేసే విధానంలో ఎంజీలో, మేము పని చేస్తాం మరియు విశ్వసిస్తాం. దేశంలో మా అన్ని సర్వీస్ సెంటర్స్ లో నీటిఆధారిత పెయింట్స్ ను చైతన్యవంతంగా వినియోగించడం ద్వారా 30,000 కేజీల వీఓసీలను ఆదా చేసినందుకు మేము ఆనందిస్తున్నాము అన్నారు

# ములుగులో మావోయిస్టుల కుట్ర భగ్నం చేసిన పోలీసులు

**ముందడుగు**

మావోయిస్టుల కుట్రను ములుగు జిల్లా పోలీసులు భగ్నం చేశారు. సాధారణ ప్రజలు తిరిగే కాలి బాటలో పెట్టిన మందుపాతరను కనిపెట్టి నిర్వీర్యం చేశారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర సరిహద్దు కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో గత రెండు రోజులుగా పోలీసులు తనిఖీలు చేపట్టారు. మావోయిస్టుల కారణంగా ఎటువంటి ప్రమాదం జరగకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వ నిషేధిత సీపీఐ మావోయిస్టులు అమర్చిన మందు పాతరలను గుర్తించడమే లక్ష్యంగా సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో



వెంకటాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని చెలిమెల గ్రామ సమీపంలో ప్రజలు తిరిగే కాలి బాటల వెంబడి మావోయిస్టులు అమర్చిన మందుపాతరలను గుర్తించారు. వాటిని సురక్షితంగా నిర్వీర్యం చేశారు.

# వాట్సాప్‌లో డిలీట్ మెసేజులు ఇలా చూడొచ్చు

## మీ ఫోన్‌లో ఈ ఒక్క సెట్టింగ్స్ మారిస్తే చాలు!

**ముందడుగు జాతీయం:**


ప్రపంచంలోని అత్యంత ప్రజాదరణ పొందిన ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్ వాట్సాప్ మన జీవితంలో ఒక ముఖ్యమైన భాగంగా మారింది. ఈ రోజుల్లో ఈ ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్ లేకుండా వ్యక్తిగతంగా లేదా వృత్తిపరంగా ఏదైనా పని చేయడం కష్టంగా మారింది.

వాట్సాప్ తన వినియోగదారుల సౌకర్యాలపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. కంపెనీ తన యాప్‌లో నిరంతరం కొత్త మార్పులు, కొత్త ఫీచర్‌లను తీసుకువస్తుంటుంది. దీని కారణంగా వ్యక్తులు ఈ యాప్‌ని ఉపయోగించడానికి ఇష్టపడుతున్నారు. వాట్సాప్‌లో రకరకాల ఫీచర్స్ సైతం తీసుకువస్తుంటుంది సంస్థ. అయితే వాట్సాప్‌లో డిలీట్ అయిన మెసేజ్‌లను చదవడం కష్టం. కానీ కొన్ని ట్రిక్స్‌ను ఉపయోగిస్తే డిలీట్ అయిన మెసేజ్‌లను చదవవచ్చు.

### వాట్సాప్ నుండి తొలగించిన సందేశాలను ఎలా చదవాలి?

వాట్సాప్‌లో డిలీట్ చేసిన ఈ మెసేజ్‌లను చదవడానికి మీకు థర్డ్ పార్టీ యాప్ ఏదీ అవసరం లేదు. మీరు మీ ఫోన్ సెట్టింగ్‌లను మార్చడం ద్వారా మాత్రమే ఈ సందేశాలను చదవవచ్చు.

1. ముందుగా ఫోన్ సెట్టింగ్‌లకు వెళ్లండి.
2. దీని తర్వాత యాప్స్, నోటిఫికేషన్ ఎంపికపై క్లిక్ చేయండి.
3. దీని తర్వాత నోటిఫికేషన్




ఎంపికపై క్లిక్ చేయండి.

4. ఇప్పుడు మీరు ఇక్కడ కిందికి స్క్రోల్ చేస్తే, ‘నోటిఫికేషన్ హిస్టరీ’ ఎంపిక కనిపిస్తుంది. మీరు దానిపై క్లిక్ చేయాలి.
5. తొలగించబడిన సందేశాలను చదవడా నికి, నోటిఫికేషన్ హిస్టరీ టోగుల్ ఆన్ చేయాలి.
6. ఈ ప్రక్రియను పూర్తి చేసిన తర్వాత మీరు తొలగించబడిన సందేశాలను సులభంగా చూడవచ్చు.
7. ఈ సెట్టింగ్ ద్వారా మీరు ఇప్పుడు WhatsApp పాత నోటిఫికేషన్‌లను మాత్రమే కాకుండా ఇతర యాప్‌ల నోటిఫికేషన్‌లను కూడా చూడవచ్చు.

అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఏంటంటే ఈ సెట్టింగ్స్ ఆప్షన్స్ అన్ని ఫోన్‌లలో ఒకే విధంగా ఉండవు. ఒక్కో ఫోన్‌లో ఒక్కో విధంగా ఆప్షన్లు ఉంటాయి. అలాగే ఈ సెట్టింగ్స్ మార్చినా మీ వాట్సాప్ చాటింగ్‌లో కనిపించకపోవచ్చు. కానీ మీరు ఎక్కడైతే నోటిఫికేషన్ హిస్టరీ ఆన్ చేసి ఉందో అక్కడ డిలీట్ అయిన మెసేజ్‌లు కనిపిస్తాయి



# లోక్ సభలో ఉద్యోగం చేస్తారా..

- అందులో ఎలాంటి పోస్టులు ఉన్నాయో చూడండి
- ఎలా దరఖాస్తు చెయ్యాలో తెలుసుకోండి

**ముందడుగు ప్రత్యేకం:**

లోక్ సభలో ఉద్యోగాల గురించి తెలుసుకోవాలని చాలా ఆసక్తి కనబరుస్తున్నారు. ఎలాంటి ఉద్యోగాలు ఉంటాయి అని గూగుల్ లో కూడా తెగ వెతికేస్తున్నారు. అయితే లోక్ సభలో ఉద్యోగం పొందవచ్చా? ఎలాంటి పోస్టులు ఉంటాయ్, ఎలా దరఖాస్తు చేసుకోవచ్చనే వివరాలు ఇప్పుడు చూద్దాం. లోక్‌సభలో ఉద్యోగాలు లేదా లోక్ సభ రిక్రూట్ మెంట్ కు సంబంధించిన సమాచారం పార్లమెంటు వెబ్‌సైట్, sansad.inలో ఇవ్వబడుతుంది.

### పార్లమెంటరీ వ్యాఖ్యాత

మీకు ప్రాంతీయ భాషలపై అవగాహన ఉంటే పార్లమెంటరీ వ్యాఖ్యాత ఉద్యోగం మీకు బెస్ట్. మీ భాషా పరిజ్ఞానం ఆధారంగా మీరు పార్లమెంటులో ఉద్యోగం పొందవచ్చు. ఈ ఖాళీల ద్వారా అస్సామీ, గుజరాతీ, కన్నడ, కాశ్మీరీ, నేపాలీ, ఒరియా, తమిళం, తెలుగు, ఉర్దూ వంటి భాషలకు వ్యాఖ్యాతల పోస్టులను నియమిస్తారు. ప్రాంతీయ భాషను జాతీయ లేదా అధికారిక భాషలోకి అనువదించడం వారి పని.

### అనువాదకులు

పార్లమెంటులో ట్రాన్స్ లేటర్స్(అనువాదకులు) కూడా నియమిస్తారు. దీని కోసం అర్హతగల అభ్యర్థికి హిందీ, ఇంగ్లీష్ తో పాటు మరే ఇతర భాషపైనా మంచి పట్టు ఉండాలి. మూడు భాషల్లో అభ్యర్థికి రాయడం, చదవడం, అర్థం చేసుకోవడం,మాట్లాడటంపై పూర్తి పరిజ్ఞానం ఉండాలి. ఇందుకోసం సంబంధిత భాషలో గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, డిప్లొమా వంటి కొన్ని విద్యార్హతలను నిర్దేశించారు. మీరు స్కూల్ స్థాయిలో ఏదైనా విదేశీ భాష నేర్చుకున్నట్లయితే, మీరు దానిలో డిప్లొమా పొందవచ్చు.

### రిపోర్టర్

లోక్‌సభ సెక్రటేరియట్‌లో రిపోర్టర్ పోస్టు కూడా ఖాళీగా ఉంది. దీని కోసం, అర్హులైన అభ్యర్థుల పరీక్షను మూడు స్థాయిలలో తీసుకుంటారు. ఇందులో షార్ట్ హ్యాండ్ పరీక్ష, రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఉన్నాయి. ఈ మూడు దశల్లో విజయం సాధించిన అభ్యర్థికి మాత్రమే పార్లమెంట్‌లో రిపోర్టర్‌గా అవకాశం లభిస్తుంది. పార్లమెంటరీ రిపోర్టర్ ఉద్యోగం పొందడానికి అభ్యర్థులు తప్పనిసరిగా హిందీ లేదా ఇంగ్లీష్ లో గ్రాడ్యుయేషన్ డిగ్రీని కలిగి ఉండాలి. పార్లమెంటరీ రిపోర్టర్ జీతం రూ.56,100 నుంచి రూ.1,77,500 మధ్య ఉంటుంది.

### ఇతర పోస్ట్‌లు

పైన తెలిపిన పోస్ట్ లు మాత్రమే కాకుండా లోక్‌సభలో రిక్రూట్‌మెంట్ జరిగే అనేక పోస్టులు ఉన్నాయి.. - కన్సల్టెంట్ ఇంటర్‌ప్రెటర్, కన్సల్టెంట్, సోషల్ మీడియా మార్కెటింగ్, సీనియర్ కంటెంట్ రైటర్, మీడియా అనలిస్ట్, జూనియర్ కంటెంట్ రైటర్, మేనేజర్ మొదలైనవి. అధికారిక వెబ్‌సైట్ sansad.inలో ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్‌లు జారీ చేయబడతాయి. మీరు వెబ్‌సైట్‌లోని రిక్రూట్‌మెంట్ విభాగంలో ఉద్యోగాలకు సంబంధించిన లేటెస్ట్ అప్‌డేట్‌లను చెక్ చేయవచ్చు.

ముందడుగు

గురువారం,
06-6-2024,
హైదరాబాద్

# పర్యావరణ వేడుకల్లో ఎన్ సిసి విద్యార్థులు

**రామంతాపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో నిర్వహణ**




**ముందడుగు హైదరాబాద్:**

ప్రపంచ పర్యావరణ దినోత్సవ సంధర్బంగా రామంతాపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో 40 మంది ఎన్ సిసి క్యాడెట్లు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ గురించి విద్యార్థులు అధ్భుతంగా మాట్లాడారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం మరియు వ్యర్ధ ఉత్పత్తుల నుండి ఉత్తమమైన వాటి గురించి మాట్లాడారు. లెఫ్టినెంట్ కె సంతోషి ఎన్‌సిసి ఆఫీసర్ ప్రాసెన్స్ లో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.

# బంగారానికి ఎందుకు అంత విలువ

**ఎందుకు అంత ధర పెట్టి కొనాలి ▪ పసుపు రంగు లోహానికి గుర్తింపు ఏలా వచ్చింది**

**ముందడుగు ప్రత్యేకం:**

రోజురోజుకు బంగారానికి పెరుగుతున్న ధరల కారణంగా నిత్యం వార్తల్లో నిలుస్తుంది. కానీ అసలు బంగారానికి అంత ధర ఎందుకు ? ఎప్పుడైనా ఆలోచించారా ? బంగారాన్ని అంత విలువైనదిగా ఎందుకు భావిస్తారో ఇప్పటికి చాలా మందికి తెలియదు. దాని గురించి ఒకసారి ఇప్పుడు తెలుసుకుందాం !

ప్రపంచ వ్యాప్తంగా బంగారం ఎంతో విలువైనదిగా భావించే ఒక లోహం. పురాతన కాలం నుండి కూడ మానవ జీవనశైలిలో బంగారానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. బంగారం ఒక మృదువైన, పసుపు రంగు లోహం. ఇతర లోహాల మాదిరిగానే, బంగారం కూడా చాలా సున్నితంగా మరియు సాగే గుణం కలిగి ఉంటుంది. అంతేకాకుండా, బంగారం విద్యుత్ మరియు వేడి, రెండింటికి మంచి వాహకంగా పనిచేస్తుంది. పూర్వ కాలంలో మొదటగా బంగారాన్ని అలంకార వస్తువుగా భావించేవారు. కాలక్రమేణా, దేశాలు, బ్యాంకులు శతాబ్దాలుగా బంగారాన్ని కరెన్సీగా ఉపయోగించడం ప్రారంభించాయి. ఇది వరల్డ్ కరెన్సీగా ఉండనప్పటికీ, దానికున్న విలువ కారణంగా బంగారం ఇప్పటికీ ప్రపంచంలోని అత్యంత ఖరీదైన లోహాలలో ఒకటిగా గుర్తింపు పొందినది.



## అసలు తుప్ప పట్టదు

దక్షిణ అమెరికాలో కొన్ని తెగల వారు బంగారాన్ని "సూర్యుని చెమట" అని నమ్ముతారు. బంగారం నిల్వల్లో భారతదేశం ఇప్పటికీ టాప్ 10 దేశాలలో ఒకటిగా ఉంది. బంగారం కేవలం ఒక అలంకరణ వస్తువు మాత్రమే కాదు. బంగారం యొక్క ప్రత్యేకమైన కెమికల్ ప్రాపర్టీస్, దాని విలువను మంరిత పెంచాయి. బంగారం ఒక తుప్ప పట్టని లోహం. ఎన్నేళ్లయిన సరే బంగారం అసలు తుప్ప పట్టదు. ఇతర మూలకాల కలయికతో అంత సులభంగా రియాక్షన్ చెందదు కాబట్టి శతాబ్దాలుగా చెడిపోకుండా నిల్వ ఉంటుంది. ఎంత కాలమైనా అదే మెరుపు, నాణ్యతను కలిగి ఉంటుంది. బంగారానికి అధిక ద్రవీభవన స్థానం లేనందున ఇతర లోహాల కంటే బంగారం కాస్త ప్రత్యేకమైనదిగా గుర్తింపు పొందినది.

## అత్యంత విలువైన లోహాము

వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ అంచనా ప్రకారం మనుషులు ఇప్పటి వరకు కేవలం 2 లక్షల 8 వేల మెట్రిక్ టన్నుల బంగారాన్ని మాత్రమే భూమి నుంచి వెలికితీయగలిగారు. అందులో ఎక్కువ భాగం 1950కి ముందు వెలికితీసినదేనని తెలిపారు. బంగారాన్ని ఎక్కువగా ఆభరణాల కోసం ఉపయోగించటానికి అసలు కారణం... బంగారానికి అలంరణగా ఉపయోగించేందుకు మంచి ఆకర్షణ కలిగి ఉండటం. పురాతన కాలం నుంచి కూడ ఇదే కారణంతోనే బంగారాన్ని అలంకరణకు ఎంచుకున్నారు. ఇప్పటి వరకు వెలికితీసిన బంగారంలో దాదాపు సగం ఆభరణాలుగా మార్చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది ప్రజలు అత్యంత విలువైన లోహాముగా బంగారాన్ని పరిగణిస్తారు. దీనికి కారణం బంగారు నాణేలను మార్పిడి సాధనంగా ఉపయోగించడం ఒక్కటే కాదు.

# యూపీలో గెలిచినా యువ ఎంపీలు

**లోక్‌సభలోకి 30ఏళ్ల లోపు యువతరం ▪ గెలిచిన యువతలో అత్యధికులు విద్యావంతులే**

**ముందడుగు ఉత్తరప్రదేశ్:**

ఉత్తరప్రదేశ్ లోక్ సభ ఎన్నికల్లో యువతరం అడుగుపెట్టింది. ఆ రాష్ట్ర ప్రజలు కూడా వృద్ధ నాయకులకు స్వస్తి పలికి, యువతను గెలిపించుకున్నారు. గెలిచిన యువతలో అత్యధికులు విద్యావంతులు, ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడేవారు ఉన్నారు. యూపీ అభివృద్ధే తమ లక్ష్యమని గెలుపొందిన యువ నాయకులు చెబుతున్నారు.



## పుష్పేంద్ర సరోజ్..

పుష్పేంద్ర సరోజ్.. ఈయన వయసు కేవలం 25 ఏండ్లు మాత్రమే. లోక్‌సభలో యంగెస్ట్ మెంబర్ కూడా. లండన్‌లోని క్వీన్ మేరీ యూనివర్సిటీ నుంచి అకౌంటింగ అండ్ మేనేజ్‌మెంట్‌లో డిగ్రీ అందుకున్నారు. సమాజ్‌వాదీ పార్టీ టికెట్‌పై కౌశంబి నియోజకవర్గం నుంచి పోటీ చేసి 1.03 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. సరోజ్ చేతిలో బీజేపీ ఎంపీ వినోద్ కుమార్ ఓడిపోయారు. పుష్పేంద్ర తండ్రి ఇంద్రజిత్ సరోజ్ యూపీ అసెంబ్లీ ఎమ్మెల్యే. నా నియోజకవర్గం అభివృద్ధిపై దృష్టి సారిస్తానని పుష్పేంద్ర సరోజ్ స్పష్టం చేశారు.

## ఇక్రా హసన్..

ఇక్రా హసన్.. ఈమె వయసు 27 ఏండ్లు. కైరానా నియోజకవర్గం నుంచి సమాజ్‌వాదీ పార్టీ టికెట్‌పై గెలుపొందారు. లండన్ యూనివర్సిటీ నుంచి ఇంటర్నేషనల్ లా కోర్సు పూర్తి చేసి పీజీ పట్టా పుచ్చుకున్నారు. నా నియోజకవర్గం అభివృద్ధితో పాటు మహిళా సాధికారత కోసం కృషి చేస్తానని ఇక్రా చెప్పారు. వెనుకబడిన తరగతుల్లోని వారి కోసం మెరుగైన విద్యను అందించడమే నా లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.

## ప్రియా సరోజ్..

ప్రియా సరోజ్.. ఈమె వయసు 25 ఏండ్లు. సుప్రీం కోర్టు లాయర్‌గా పని చేస్తున్నారు. మచ్చిలిషార్ నియోజకవర్గం నుంచి సమాజ్‌వాదీ పార్టీ టికెట్‌పై 35,850 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మాజీ ఎంపీ తుఫానీ సరోజ్ కుమార్తెనే ప్రియా సరోజ్.

## ఆనంద్ గోండ్..

ఆనంద్ గోండ్.. పీహెచ్‌డీ పట్టా పుచ్చుకున్నారు. ఎంబీఏ డిగ్రీ కలిగి ఉన్నారు. బీజేపీ తరపున బహ్రైచ్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి 64,227 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

## ఉజ్వల్ రమణ్ సింగ్..

ఉజ్వల్ రమణ్ సింగ్.. సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో డిగ్రీ పూర్తి చేశారు. ఢిల్లీ యూనివర్సిటీ లా స్కూల్‌లో న్యాయవిద్య చదివారు. అలహాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేసి 58,795 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

## శశాంక్ మణి త్రిపాఠి..

శశాంక్ మణి త్రిపాఠి.. ఐఐటీ ఢిల్లీ నుంచి బీటెక్ పూర్తి చేశారు. ఐఎండీ ల్యావుసనే నుంచి ఎంబీఏ డిగ్రీ అందుకున్నారు. డియోరియా నియోజకవర్గం నుంచి బీజేపీ టికెట్‌పై 34,842 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

ముందడుగు
గురువారం, 06-6-2024, హైదరాబాద్



# సత్యభామగా నా స్టైల్‌లో నటించా..

## కాజల్ అగర్వాల్ చిట్‌చాట్

టాలీవుడ్ కలువ కండ్ల సుందరి కాజల్ అగర్వాల్ (Kajal Aggarwal) టైటిల్ రోల్ పోషిస్తున్న మూవీ సత్యభామ (Satyabhama). Kajal 60గా వస్తోన్న ఈ మూవీని సుమన్ చిక్కాలా డైరెక్ట్ చేస్తున్నాడు. సత్యభామ జూన్ 7న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా ఉంది కాజల్ అగర్వాల్ టీం. ప్రమోషన్‌లో భాగంగా మీడియాతో చిట్ చాట్ చేసింది కాజల్ అగర్వాల్ . సత్యభామ విశేషాలు కాజల్ అగర్వాల్ మాటల్లోనే..

### సినిమా గురించి..

యువత, గేమ్స్, బెట్టింగ్, మతం లాంటి కీలక విషయాల నేపథ్యంలో ఉంటుంది. కానీ సినిమా ఏ మతాన్ని తక్కువ చేసి చూపించదు. ఇది కేవలం కథలో భాగం మాత్రమే. మీరు ట్రైలర్‌లో చూసినట్టుగా సినిమాలో చాలా ట్విస్టులు, మలుపులుంటాయి. థియేటర్లలో మీ కండ్లకు నమ్మశక్యం కానట్వంటి అనుభూతిని, సర్‌ప్రైజ్‌ను మీరు అనుభవించాలని కోరుకుంటున్నా.

### స్క్రీన్‌పై కాప్‌గా నటించడం ఎలా ఉంది..?

గతంలో నేను జిల్లా సినిమాలో పోలీస్ గెటప్‌లో కనిపించా. కానీ అది సీరియస్ రోల్ కాదు. సత్యభామలో నేను పవర్‌ఫుల్ పోలీసాఫీసర్‌గా కనిపిస్తా. ఇప్పటికే చాలా మంది హీరోయిన్లు పోలీస్ పాత్రలు చేశారు. కానీ ఇది మాత్రం నాకు పూర్తిగా కొత్తది. నా స్టైల్‌లో నటించా.. మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నా.

### శశికిరణ్‌తో పని చేయడం ఎలా ఉంది..?

శశికిరణ్ మంచి డైరెక్టర్. ఆయన గత సినిమాలు చూశా. సత్యభామను ఎందుకు డైరెక్ట్ చేయడం లేదని అడిగా. తాను సినిమాకు సమర్పకుడిగా వ్యవహరిస్తూ స్క్రీన్‌ప్లే అందిస్తున్నానన్నాడు. శశి నిర్ణయాన్ని నేను పూర్తిగా గౌరవిస్తా. ఈ సినిమా అన్ని విధాలుగా విజయవంతమయ్యేలా చూసుకున్నాడు.

### మీ నిజ జీవితానికి సత్యభామ పాత్ర ఎంత దగ్గరగా ఉంటుంది..?

సత్యభామ పాత్ర నా వ్యక్తిగత జీవితానికి దగ్గరగా ఉంటుంది. నిజజీవితంలో సమాజంలో ఏదైనా జరిగితే నేనెలా రియాక్ట్ అవుతానో సినిమాలో నా పాత్ర అలాగే ఉంటుంది. నేను బయటకు వచ్చి ర్యాలీలు నిర్వహించకపోయినా.. సంఘటన గురించి నా అభిప్రాయాలు, ఆలోచనలను షేర్ చేసుకుంటాను. సమాజంలో జరిగే విషయాలపై అందరిలాగే నాకూ వ్యక్తిగత అభిప్రాయాలున్నాయి.

# థగ్ లైఫ్ షూట్.. కమల్‌హాసన్ అండ్ టీం

## ఇప్పుడెక్కడుందో తెలుసా..?



ఉలగనాయగన్ కమల్‌హాసన్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి థగ్ లైఫ్. KH234 ప్రాజెక్టుగా వస్తోన్న ఈ చిత్రానికి లెజెండరీ డైరెక్టర్ మణిరత్నం దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీలో కోలీవుడ్ స్టార్ హీరో శింబు కీలక పాత్ర పోషిస్తుండగా.. ఐశ్వర్యలక్ష్మి, త్రిష, గౌతమ్ కార్తీక్, జోజు జార్జ్, దుల్కర్ సల్మాన్, జయం రవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

మేకర్స్ ఇప్పటికే Sigma Thug Rule అంటూ శింబు ఇంట్రడక్షన్ వీడియోను షేర్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. తాజా షూటింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. థగ్‌లైఫ్ షూటింగ్ ప్రస్తుతం పాండిచ్చేరి ఎయిర్‌పోర్టులో కొనసాగుతోంది. ఈ షూట్‌లో కమల్ హాసన్, శింబు, అశోక్‌సెల్వన్ పై వచ్చే సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్టు సమాచారం. ప్రస్తుతం గ్యాంగ్‌స్టర్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరణ కొనసాగుతోంది. జెట్‌స్పీడ్‌లో సినిమాను పూర్తి చేసి ఈ ఏడాది చివరలో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు రెడీ అవుతున్నారు మేకర్స్. తాజా అప్‌డేట్‌తో ఫుల్ ఖుషీ అవుతున్నారు అభిమానులు, మేకర్స్.

ఈ మూవీకి ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తుండటంతో క్యూరియాసిటీతోపాటు అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రాన్ని కమల్ హాసన్‌ఉదయనిధి స్టాలిన్ సమర్పణలో రాజ్‌కమల్ ఫిలిం ఇంటర్నేషనల్, రెడ్ జియాంట్ మూవీస్, మద్రాస్ టాకీస్ బ్యానర్లపై కమల్ హాసన్‌ఆర్ మహేంద్రన్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం ఢిల్లీలోని సంకట్ మోచన్ హనుమాన్ మందిర్‌లో జరిగిన షూటింగ్ స్టిల్స్ ఇప్పటికే నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. మరోవైపు థగ్ లైఫ్ టీంతో డిజైన్ చేసిన వీడియో కూడా ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతోంది.



# పవన్ కల్యాణ్, నరేంద్రమోదీకి మహేశ్‌బాబు, వెంకటేశ్ శుభాకాంక్షలు

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో టీడీపీజనసేన బీజేపీ కూటమి అఖండ విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. ఏపీలో మొత్తం 175 అసెంబ్లీ స్థానాలకు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి 164 సీట్లు గెలిచింది. మరోవైపు నరేంద్రమోదీ భారీ విక్టరీతో గెలుపొంది.. మూడోసారి ప్రధానమంత్రి కాబోతున్నారని తెలిసిందే. ఈ నేపథ్యంలో నరేంద్రమోదీ, పవన్ కల్యాణ్, చంద్రబాబునాయుడుకు టాలీవుడ్ స్టార్ హీరోలు మహేశ్‌బాబు, వెంకటేశ్ శుభాకాంక్షలు తెలియజేశారు. మా ప్రధానమంత్రిగా అఖండ విజయం సాధించిన నరేంద్రమోదీ సార్‌కు నా అభినందనలు. మీరు బలమైన, ప్రకాశవంతమైన భారతదేశాన్ని నిర్మించడంలో మీ విజయపరంపరను కొనసాగించాలని కోరుకుంటున్నానని ట్వీట్ చేశాడు మహేశ్‌బాబు. పవన్ కల్యాణ్.. మీ అద్భుతమైన విజయానికి అభినందనలు. ప్రజలు మీపై ఉంచిన విశ్వాసానికి మీ విజయం ప్రతిబింబం. మీ విజయంతో నిండిన పదవీకాలంలో మా ప్రజల కోసం మీ కలలను సాకారం చేస్తారని ఆశిస్తున్నానన్నాడు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఘన విజయం అందుకున్న చంద్రబాబునాయుడుకు హృదయపూర్వక అభినందనలు. మీరు ఏపీ అభివృద్ధికి శ్రేయస్సుతో కూడిన మీ విజయవంతమైన పదవీకాలం వినియోగిస్తారని ఆశిస్తున్నానని ట్వీట్ చేశాడు.